# డా. బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం-శ్రీకాకుళం

(Accredited with NAAC 'B' Grade, UGC-12(B), 2(F) Recognised and ISO 9001:2015 Certified)

ESTD.2008

# Dr.BRAU News Recap

(Bi-Lingual In - House Journal)

ETCHERLA - SRIKAKULAM, (A.P.) INDIA-532410 **JULY- 2024** Tel.No.08942-240900, www.brau.edu.in




## Research Forum launched



Dr. B.R. Ambedkar University recently established Research Forum for sharing information, knowledge among the academic fraternity. Vice-Chancellor Prof. K.R. Rajani formally inaugurated the forum on July 15th, 2024. In her inaugural address, the Vice-Chancellor advised the faculty members to keep abreast of the latest changes in their respective fields of knowledge and publish their research findings, in various national journals and bring laurels to Dr.BRAU. Teachers should try to jointly publish publications by being a guide to researchers and students. Varsity Rector and Research Forum Chairman Prof. B.Addai, Registrar Prof. P. Sujatha, Principals Dr. M. Anuradha, Dr. Ch. Rajasekhara rao, Research Forum Chief Convener Dr. N. Santosh Ranganath, deans and coordinators participated in this meeting.

Meanwhile, as part of this research forum, every Monday, a faculty member will give a brief presentation on a research topic in the university. On the first day, the Assistant Professor of the Department of the English, Dr. P. Ravi Kumar spoke on "Phonetics", Dr. B.Srinivasa Rao, Asst. Professor of Dept. of Mathematics gave a lecture on "Fixed Point Theory", on July 22nd, 2024 and Dr. G.Rama Krishna, Asst. Professor of Dept. of CSE delivered the speech on "Machine Learning Algorithms for Real-time Applications on July 29th, 2024. Prof. B.Addai, Rector of DR. BRAU will be Chairman and Dr. N. Santosh Ranganath as the chief convener, Dr. P.Ravi kumar, Dr. L.Vijaya Kumar, Dr. N.Madhu latha are the members of the forum.

### Book on 'Cancer Prevention' released

VC Prof. K.R. Rajini unveiled a book titled 'Research book on Cancer Prevention'. The book edited by Varsity Registrar, senior faculty in the Department of Biotechnology, Prof. P. Sujatha. The book was published by Elseware Publication of Britain. The book discusses in detail the causes and the precautions to be taken about the most common type of cancers - 'hepatocellular carcinoma', theranostics, radiopharmaceuticals, precision medicine, etc., is. The authors gave detailed information on the causes, and treatments of lung, liver and other types of cancers.

### నూతన విద్యార్థుల రాకతో...

## కేంపస్ జోష్




ఈ విద్యాసంవత్సరంలో నూతన విద్యార్థుల రాకతో కేంపస్ కోలాహలంగా మారింది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వారితో విభాగాలు, హాస్టళ్లు సందడిగా మారాయి. సీనియర్ విద్యార్థులు వారిని సాధరంగా ఆహ్వానిస్తూ కేంపస్‌లో స్నేహపూర్వక వాతావరణానికి బాటలు వేస్తున్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల ప్రథమ సంవత్సరం ప్రవేశాలు దాదాపు పూర్తి కావడంతో ఆయా విభాగాల్లో జోష్ కనిపిస్తోంది. మెకానికల్, ఈసీఈ, సిఎస్ఈ, సివిల్, ఎలక్ట్రికల్ బ్రాంచిల్లో ఈ ప్రవేశాలు రెండు కౌన్సిలింగ్‌ల ద్వారా జరిగాయి. జెఎన్‌టియు-కాకినాడ నిర్వహించిన ఏపి ఈఏపిసెట్ -2024 ద్వారా జరిపిన ఈ ప్రవేశాల ప్రక్రియ ముగిసింది. డిప్లొమోలు పూర్తిచేసి ఇంజినీరింగ్ కోర్సుల్లో రెండో ఏడాదిలోకి ప్రవేశాల పొందే ప్రక్రియ కూడా పూర్తి అయింది. నూతనంగా ప్రవేశాలు పొందిన వారికి హాస్టల్ వసతి కూడా కల్పించారు.

- తరువాయి 2వ పేజీలో



## ఘన నివాళిలు

**మహానీయులు, పోరాటయోధులు సేవలను స్మరిస్తూ డాక్టర్ బిఆర్ఏయూ, వారికి జులై నెలలో వివిధ సందర్భాల్లో ఘన నివాళులు అర్పించింది.**

డా.బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జులై నాలుగో తేదీన అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె. ఆర్. రజని మాట్లాడుతూ, చిరు వయసులోనే మరణించినా తన ధైర్య సాహసాలతో శతాబ్దాల ఖ్యాతిని పొందిన అల్లూరి సీతారామరాజు అందరికీ ఆదర్శం కావాలని అన్నారు. నిరక్షరాస్యతతో, పేదరికాన్ని అనుభవిస్తున్న గిరిజనుల సహకారంతో స్వాతంత్ర్య పోరాటానికి సిద్ధం అయిన మహా మనీషి అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. గౌరవ అతిథిగా విచ్చేసిన రెక్టార్ ఆచార్య బి. అడ్డయ్య అల్లూరి సీతారామరాజు జీవిత విశేషాలను తెలియజేస్తూ నేటి యువతరం అతని పోరాట పటిమను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయి అందుకోవాలని సందేశం ఇచ్చారు.



అదేవిధంగా జులై 15వ తేదీన డా. దుర్గాబాయి దేశముఖ్‌కు 'వర్శిటీ ఘన నివాళిలు అర్పించింది. దుర్గాబాయి 115వ జయింతి కార్యక్రమాన్ని వర్శిటీలో నిర్వహించగా, ఈ సందర్భంగా వైస్-ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్. రజని మాట్లాడుతూ మహిళా అభ్యున్నతికి, పేదల సంక్షే మానికి, జాతీయ సమైక్యతకు ఎనలేని కృషి జరిపిన డా. దుర్గాబాయి దేశముఖ్ జీవితం ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. పలు పదవులు ద్వారా సమాజ సేవలో చివరి వరకూ గడిపిన స్ఫూర్తిప్రధాత దుర్గాబాయి అని కొనియాడారు. ధీరవనితగా, ఆంధ్ర మహిళా వ్యవస్థాపకు రాలిగా, పద్మవిభూషణ్ గ్రహీతగా ఖ్యాతి గాంచిన దుర్గాబాయి, ఆంధ్ర విశ్వవిద్యాలయం తొలివిద్యార్థిని కావడం ఎంతో గర్వకారణమన్నారు. - తరువాయి 2వ పేజీలో

# Dr. BRAU Ink pact with ICDT



Dr. B.R. Ambedkar University has entered into a Memorandum of Understanding (MoU), with Innovative Center for Drone Technologies (ICDT-Visakhapatnam) of Rosis Pvt. Ltd. for conducting training programs in the field of drones and social integration studies. Officials of both the organizations signed the MoU documents on July 25th, 2024. On this occasion Dr. BRAU Vice-Chancellor Prof. K.R. Rajani said that this organization has already entered into an agreement with Andhra University and has undertaken many studies. He said that through the MoU signed by Dr. BRAU, the students will get an opportunity to train in the field of drone flight. SKV Satish, CEO of Rosis said, in this program that short term training classes of six days to 50 days duration will be started in the varsity soon. Those who complete this training will get an opportunity to work in agriculture, telecom, construction and other fields. Those who attained 18 years and not more than 65 years old are eligible to attend the training programs. Candidates who completed 10th standard can avail this opportunity. In this program, varsity Rector Prof. B. Addai, Registrar Prof.P.Sujatha, ICDT president Dr. O.R.M.Rao (Vizag), ICDT R&D-Representatives P.Sai Lalitha, Imran, Varsity O.S.D. Dr. U. Kavya jyotsna, Varsity R&D-Dean Dr.N.Lokeshwari, Assistant Dean Dr.N.Madhulatha, Placement Officer K. Vidyasagar and others participated.




(మొదటి పేజీ తరువాయి) : డా.బిఆర్ఏయూ ఆధ్వర్యంలో బాబూ జగజ్జీవన్ రామ్ వర్ధంతి సభ జులై 6వ తేదీన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె. ఆర్. రజని మాట్లాడుతూ, వివక్షతలు ఎన్ని ఎదురైనా ప్రజలను ఉద్ధరించడానికి పూనుకుని ఆదిశగా కృషి చేసిన మహనీయుడు బాబూ జగజ్జీవన్ రామ్ అని, విద్యార్థులు ఇటువంటి వారిని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయి అందుకోవాలని అన్నారు. దేశంలో ఆర్థిక పరిస్థితులు కుంగిపోయిన సమయంలో అత్యంత సమర్థవంతంగా పని చేసి, దాదాపు అయిదు దశాబ్దాల రాజకీయ చరిత్ర కలిగిన దళితాభ్యుదయవాది జగజ్జీవన్ రామ్ అని అన్నారు. ఈ కార్యక్రమాలలో రెక్టార్ ఆచార్య బి. అడ్డయ్య. రిజిస్ట్రార్ ఆచార్య పి. సుజాత, ఓ. ఎస్. డి. డా. యు.కావ్య జ్యోత్స్న, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఉదయ భాస్కర్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.అనురాధ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. సిహెచ్. రాజశేఖర్ మరియు బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అంతకుముందు ఆయా మహనీయుల చిత్రపటానికి పూలమాలలు వేసి అధికారులు ఘన నివాళులర్పించారు.

# "నాణ్యతయుతమైన నీటి సౌకర్యానికి వర్శిటీ ప్రాధాన్యత"

## వీసీ ఆచార్య కె.ఆర్.రజని



విద్యార్థులకు, వర్శిటీ వర్గాలకు కలుషితంలేని నాణ్యతయుతమైన నీటి సరఫరాకు, సౌకర్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు డా.బిఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య కె.ఆర్.రజని తెలిపారు. ఇటీవల, వర్శిటీలోని మహేంద్రతనయ విద్యార్థినిల హాస్టల్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్‌ను ప్రారంభించారు. హాస్టల్స్‌తో పాటు పరిపాలనా కార్యాలయాలు, తరగతుల గదులకు అనుకొని ఇటీవల పూర్తిస్థాయిలో మంచినీటి సౌకర్యం కల్పనకు చర్యలు చేపట్టామని ఈ సందర్భంగా తెలియజేశారు. పాడుబడిన వాటర్ మిషన్లను మరమ్మత్తు చేపడుతూనే వర్శిటీలోని పలు చోట్ల మరిన్ని త్రాగునీటి సరఫరా యంత్రాలను ఏర్పాటు చేయడమైందన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత వర్శిటీ వర్గాల అందరిపైనా ఉందని సూచించారు.

వర్శిటీ రెక్టార్ ఆచార్య బి. అడ్డయ్య, రిజిస్ట్రార్ ఆచార్య పి. సుజాత, వర్శిటీ హాస్టల్స్ ఛీప్ వార్డెన్ డా.ఎన్. లోకేశ్వరి, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్.ఉదయభాస్కర్, ఓఎస్డి డా.యు.కావ్యజ్యోత్న, హాస్టల్స్ డిప్యూటీ వార్డెన్లు డా.బి.వినూ, డా. ఎం.చిన సుబ్బారావు తదితరులు ఈ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

**మొదలైన 'పరిచయ తరగతుల కార్యక్రమం:** నూతనంగా కేంపస్‌లో అడుగుపెట్టిన వారికి ప్రత్యేకంగా వారం రోజులు పాటు తరగతులను నిర్వహించనున్నారు. ఆయా రంగాల్లో నిపుణులను ఆహ్వానించి భావవ్యక్తీకరణ, సైకాలజీ కౌన్సిలింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, కెరీర్ ఎంపికతో పాటు ర్యాగింగ్ నివారణ, పర్యావరణ పరిరక్షణ, మానవ విలువలు పై అవగాహన కల్పించనున్నారు. కాగా, ఈ పరిచయ కార్యక్రమ ప్రారంభ సమావేశాన్ని 'వర్శిటీ మెయిన్ సెమినార్ హాల్‌లో నిర్వహించారు. గౌరవ అతిదిలుగా డా. బిఆర్ఏయూ అంబుడ్స్‌పెర్సన్‌లైన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి మరియు ఆచార్య వి. బాలమోహన్‌దాస్ మరియ రిటైర్డ్ ప్రిన్సిపల్ జడ్జి(నెల్లూరు) జస్టిస్ జి.వెంకట క్రిష్ణయ్య మాట్లాడుతూ సమాజహితాన్ని, ప్రకృతి పరిరక్షణను, భారతీయ విలువలను కాపాడేటటు వంటి సాంకేతిక విజ్ఞానం నేడు అవసరమని అభిప్రాయ పడ్డారు. ఏవరి జీవితంలోనైనా ఎంత అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందిన అది సమాజ వినాశకాన్ని కోరుకోరాదని అన్నారు. సమాజంతోనూ, ప్రకృతితోనూ స్నేహపూర్వకంగా ఉంటే ఎంచుకున్న వృత్తిలో ఎంతస్థాయికైనా ఎదగవచ్చునన్నారు. సాంకేతికాభివృద్ధిని విద్యార్థులు దుర్వినియోగం చేయరాదని సూచిస్తూ రాజ్యాంగాన్ని, మహిళలను, ప్రభుత్వ నియమ నిబంధనలను,

## నూతన విద్యార్థుల రాకతో కేంపస్ జోష్

భారతీయ సంస్కృతి-ఆచారాలను తప్పక గౌరవించి బాధ్యతాయుతమైన సాంకేతిక నిపుణులుగా ఎదగాలన్నారు. కేంపస్ జీవితం ఎన్నో ప్రాంతాలు, వర్గాలకు చెందిన అభిరుచులు, సంస్కృతులు, అనుభవాలను పరిచయం చేస్తుందని పేర్కొంటూ విజ్ఞానాన్ని పొందడటంతో పాటు క్రీడలు, సాంస్కృతిక తదితర రంగాల్లోనూ పాల్గొనాలన్నారు. డా.బిఆర్ఏయూ వైస్-ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్.రజని మాట్లాడుతూ ఎంచుకున్న రంగంలో ఎంత సాంకేతికత నైపుణ్యత సాధించినా మంచి పుస్తకాలను, ప్రముఖ జీవితాలను చదవడాన్ని ఎన్నడూ విస్మరించరాదన్నారు. ఆలోచనలు, ఆవిష్కరణలు, వనరులు, సంపదలు సృష్టించడంలోనూ విద్యార్థులు తమ భావితరాలకు ఆదర్శనీయంగా నిలవాలన్నారు.

వర్శిటీ రెక్టార్ ఆచార్య బి.అడ్డయ్య, రిజిస్ట్రార్ ఆచార్య పి.సుజాత, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్, డా. సిహెచ్.రాజశేఖర్ రావు, ఓఎస్‌డి డా. యు.కావ్యజ్యోత్స్న, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు ఈ సమావేశంలో మాట్లాడారు.

వర్శిటీలోని పలు విభాగాలకు గాను ఐసెట్, లాసెట్, ఎడ్‌సెట్, ఐటెప్ కన్వీనర్‌లు జరిపే ప్రవేశాల ప్రక్రియలకు కొద్దిరోజులలో వెబ్‌కౌన్సిలింగ్ షెడ్యూళ్లు విడుదల కానున్నాయి.

# LMU workshop



Legal Management Unit (LMU) of APCFSS organized an awareness programme on 18th, 19th, July at AP State Higher Education Council office at Managalagiri. The workshop was aimed at creating awareness on legal cases related to universities and constitution of legal cells. In the two day workshop, training was imparted on how to respond to the Courts directives etc. Officials of APSCHE, CCE, CTE, DET, and officers from various universities of Andhra Pradesh attended the programme. Dr. J.K.L. Sujatha, Dr.Y.Rajendra Prasad and A.Ramu participated from Dr. BRAU.

## Legal Cell Re-Constituted

Dr.B.R. Ambedkar University, has re-constituted the existing legal cell as per the guidelines of Dept. of Higher Edu., Govt. of Andhra Pradesh. This would aid in monitoring and speedy disposal of cases pending in various courts, and also matters related to RTI of the university. The cell was constituted with Dr.J.K.L.Sujatha as Director, Dr. Y.Rajendra Prasad as Co-Director, Dr. G. Jaya Lakshmi, Dr. T.Bala Krishna, G.Manmadha Rao, K. Radhika as members and A. Ramu as supporting staff.

## ఆగష్టు 30, 31 తేదీల్లో జాతీయ సెమినార్



డా.బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగం (డిసీఎంఎస్) నిర్వహిస్తున్న జాతీయ సెమినార్‌కు సంబంధించిన ప్రత్యేక బ్రోచర్ను వర్శిటీ వైస్-ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్.రజని ఇటీవల ఆవిష్కరించారు. డిసీఎంఎస్‌కు చెందిన సీనియర్ అధ్యాపకుడు డా.కె. అచ్యుతరావు కన్వీనర్‌గా 'డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్, హ్యూమన్ రీసోర్స్ మేనేజ్‌మెంట్' అంశంపై ఆగష్టు 30, 31 తేదీల్లో ఈ సెమినార్ నిర్వహించనున్నారు. వర్శిటీ రెక్టార్ ఆచార్య బి.అడ్డయ్య, రిజిస్ట్రార్ ఆచార్య పి.సుజాత, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.అనురాధలు ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# Additional Charges:

Faculty members of college of Arts, Science and Engineering Dr. B.R. Ambedkar University were given additional administrative charges for administrative convenience. They were appointed as Directors, Co-ordinators and assistant deans for the respective offices and administrative wings. Recently, Vice-Chancellor of the University Prof. K.R. Rajani issued orders to this effect. Principal-College of Engineering Senior faculty- Dept. of Education, Dr. J.L. Sandhyarani appointed as Director of Varsity Counseling Center. Dr. U.Santhi, Dept. of Telugu as appointed as Director for the newly established Savitri Bai Phule women's study center. Dr. M. Padma Rao (Dept. of Chemistry), appointed as the Director of the newly established Ambedkar Study Center in Dr.BRAU. Dr. N.Govinda Raju (Dept. of Library Sciences) as honorary Librarian. Dr. M. Chinna Subba Rao (DCMS) in-charge of university clean and green, Dr. G. Ramakrishna (Dept. of CSE) as Assistant Dean Confidential-Paper Setting, Revaluation and in-charge of the University Website, Dr. L.Vijayakumar (Dept. of Mathematics) as Assistant Dean of Transport, Dr. M.Srinivas and Dr. A.Bhaskar (Physical Education) are as Sports Office Secretaries, Mrs. B. Vyasageeta (Dept. of CSE) as AICTE-Varsity Nodal Officer, Dr. K. Uday Kiran (Dept. of Telugu) as Coordinator of Alumni Affairs, Dr. P. Ravikumar (Department of English ) as Coordinator of cultural affairs. Mrs. T. Bhavani (Dept. of EEE) will look after the electrical works in the university. Registrar of Dr. BRAU, Prof. P. Sujatha, handed over the appointment orders to the faculty.

## క్యాంపస్‌లో "ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమం



పర్యావరణ పరిరక్షణ కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇటీవల ప్రారంభించిన "ఏక్ పేడ్ మా కే నామ్(తల్లితో కలిసి తల్లిపేరుతో మొక్క నాటుట) కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలని డా. బి.ఆర్. అంబేద్కర్ యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్. రజని సూచించారు. ఈ ఉద్యమంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. 'వర్సిటీ ఎన్ఎస్-ఎస్ యూనిట్-7 ఆధ్వర్యంలో జులై 8వ తేదీన క్యాంపస్ లో జరిగిన ఈ కార్యక్రమంలో వీసీ పాల్గొని మొక్కలు నాటారు. మొక్కలు నాటడంతో పాటు వాటి ఎదుగుదల బాధ్యతను ఆయా యూనిట్లు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య పి.సుజాత,ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. ఎం. అనురాధ, హాస్టల్స్ చీఫ్ వార్డెన్ డా.ఎన్.లోకేశ్వరి, పీడీ డా.కె. శ్రీనివాసరావు, యూనిట్-7 ప్రోగ్రాం ఆఫీసర్ టి.భవాని, ఎన్ఎస్ఎస్ వాలంటరీలు పాల్గొన్నారు.

## 'వర్శిటీకు మంచి పేరు తీసుకురావాలి

### వీసీ ఆచార్య కె.ఆర్. రజని



కేంపస్ విద్య పూర్తిచేసుకున్న విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించి వర్శిటీకు మంచి పేరు తీసుకురావాలని డా.బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్.రజని అన్నారు. వర్శిటీ విద్యా విభాగం ఆధ్వర్యంలో జులై 18వ తేదీన నిర్వహించిన బి.ఇడి. (ప్రత్యేకం) విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో వీసీ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. మెరుగైన, విలువలతో కూడిన సమాజానికి.... ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ ఉపాధ్యాయవిద్య కోర్సు పూర్తిచేసిన వారిపై మరింత బాధ్యత ఉంటుందన్నారు. 'వర్శిటీ రెక్టార్ ఆచార్య బి. అడ్డయ్య, రిజిస్ట్రార్ ఆచార్య పి.సుజాత, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం. అనురాధ తదితరులు ఈ కార్యమ్రంలో మాట్లాడారు. విద్యా విభాగం సమన్వయకర్త డా. హెచ్.సుబ్రహ్మణ్యం, విభాగం అధ్యాపకులు డా. ఎన్.వి.స్వామినాయుడు, డా. జె.ఎల్.సంధ్యారాణి, డా. ఎన్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# Cost-Effective Rocket Model:

Research shows that rocket landing technology is a multi-core venture. In this process, the rocket designed at the cost of crores of rupees will fall into the sea after completion of the launch. Internationally many experiments are currently being conducted on re-landing technology. If it lands safely on the ground without damaging equipment, it can be used again for launch. With the aim Dr. B.R. Ambedkar University engineering students have experimented with low cost and have succeeded. At present research is being done on this experiment in the research hub established in the Dr. B.R. University, Srikakulam.

Students of College of Engineering, Dr. BRAU developed cost-effective rocket technology recently. A team of third year Mechanical Engineering students of Dr. BR Ambedkar University of Srikakulam focused on the research with university hub and decided make rockets with a re-landing technology to minimize the cost of the space technology. The experiment was named as Space Propellant Specimen Test (SPST). Under the leadership of the University Vice-Chancellor Prof. K.R. Rajani, guidance of the Principal-College of Engineering Dr. Ch Rajasekhara Rao and head of the Dept. of Mechanical Engineering Dr.N. Madhulatha, team members successfully completed the first stage of the rocket launch anlysis. Team lead by B.Jayanth, prepared the model of a rocket with 3D printing technology using plastic and Ammonium Perchlorate Composite Propellant (APCP) fuel which is used in Amateur rockets. Cost-effective rocket innovation successfully completed at Bontala koduru beach, near Etcherla, Srikakulam Dist. Team members



N.Abusolam, T. Gowrishankararao, Ch.Lakshmanrao, Y. Vinay, K. Vijay also participated in this experiment.

**Appreciation:**

The State Education Minister Nara Lokesh appreciated the experiment of the students through 'X'. A rocket experiment designed with low-cost re-landing technology was recognized as the talent of the students. For future student experimentation, they assured that there will be support.



Local MP and Ministry of Avaition, Govt.of India Sri.Kingarapu Rammohnan Naidu also extended his warm wishes and support to team of students for their endeavor journey in the area of cost-effective rocket technology

## Media View



ఆలోచన అదిరింది..

ప్రయోగం ఫలించింది

యువత సరికొత్త ఆలోచనలకు ప్రోత్సాహం తోడైతే.. రంగమేదైనా వారు దూసుకెళ్తారు. ఆకాశమే హద్దుగా ముందుకు సాగుతారు. ఎచ్చెర్లలోని డా.బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ మెకానికల్ బ్రాంచి మూడో సంవత్సరం చదువుతున్న ఆరుగురు విద్యార్థుల ప్రతిభా పాటవాలు అందుకు చక్కని ఉదాహరణ. వీరు ఇటీవల అధ్యాపకుల సహకారంతో రాకెట్ రీ ల్యాండింగ్ సాంకేతిక (రీలాంచ్ రాకెట్) ప్రాజెక్టు చేపట్టారు. ఆ వివరాలు విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ దృష్టికి వెళ్లడంతో ఆయన ఇటీవల 'ఎక్స్'లో వారిని అభినందించారు. – న్యూస్‌టుడే, ఎచ్చెర్ల

వీరి ఆలోచనలు

రాకెట్ వేగం!

# హెల్త్ కోర్సుల్లో ప్రవేశానికి

## డా. బిఆర్ఏయూ దరఖాస్తులు ఆహ్వానం

బొలినేని మెడ్ స్కిల్స్ (జెమ్స్-రాగోలు)తో సంయుక్తంగా నిర్వహిస్తున్న హెల్త్ సంబంధిత కోర్సులకు 2024-2025 విద్యాసంవత్సరంలో ప్రవేశానికి డా.బి.ఆర్.అంబేద్కర్ విశ్వ విద్యాలయం, దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. మాస్టర్ ఆఫ్ హెల్త్ కేర్ అడ్మినిస్ట్రేషన్ (రెండు సంవత్సరాలు- 40 సీట్లు), పీజీ డిప్లొమో ఇన్ మెడికల్ రికార్డ్స్ అండ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ (ఒక ఏడాది- 40 సీట్లు) కోసం దరఖాస్తులను ప్రస్తుతం స్వీకరిస్తున్నట్లు డా. బిఆర్ఏయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.అనురాధ తెలిపారు. ఎంబిబిఎస్, బిడిఎస్, బిఎస్సీ (జనరల్), బిఫార్మసీ, బిఎస్సీ (నర్సింగ్), బిహెచ్ఎంఎస్ లేదా బిఎఎంఎస్, బిఎ, బికాం తదితర కోర్సులు పూర్తిచేసిన వారు ఈ కోర్సుల్లో చేరేందుకు అర్హులని తెలియజేశారు. 20 నుంచి 35 సంవత్సరాల మధ్యలో ఉన్నవారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, రూ.250లు ఆన్లైన్ పేమెంట్ చెల్లించి దరఖాస్తులను వెబ్సైటులు నుంచి పొందవచ్చునని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ దరఖాస్తులను ఆగష్టు 30వ తేదీ వరకూ ఎటువంటి అపరాధరుసం లేకుండా స్వీకరించనున్నట్లు తెలియ జేశారు. వర్శిటీ, బొలినేని మెడ్ స్కిల్స్ సంబంధిత కార్యాలయాల్లో స్వయంగా గాని, పోస్టల్ ద్వారా వీటిని అందజేయవచ్చునని ఆమె సూచించారు. మరిన్ని వివరాలకు 79950 13422, 76809 45357 ఫోన్ నెంబర్లుకు సంప్రదించాలని లేదా www.brau.edu.in, www.bolinenimedskills.inవెబ్సైట్లు చూడాలని ప్రిన్సిపాల్ డా. ఎం. అనురాధ తెలిపారు.



### స్పెషల్ డ్రైవ్ పరీక్షలు :

2011-2015 ఇయర్ ఎండ్ విధానంలో డిగ్రీ చదవి సబ్జెక్టులు తప్పిన వారికి డా.బిఆర్ఏయూ ప్రత్యేకంగా సెప్టెంబరులో స్పెషల్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించనుంది. ఈ పరీక్షలకు దరఖాస్తు చేసుకునేందుకు ఆగష్టు 14 చివరి తేదీ. హాల్‌టిక్కెట్లును 20వ తేదీ నుంచి పొందవచ్చు. దరఖాస్తు చేసిన వారికి ఆగష్టు 22 నుంచి 31 వరకూ ప్రాక్టికల్స్ పరీక్షలను తొలుతు నిర్వహిస్తారు. సెప్టెంబరు 3వ తేదీ నుంచి థియరీ పరీక్షలు ప్రారంభం అవుతాయి. ఒక సబ్జెక్టుకు మరియు ప్రాజెక్టు-వైవా పరీక్షలకు రూ.3,000లు ఫీజుగా నిర్ణయించారు. మొత్తం సబ్జెకులు రాయదలసిన ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరాల విద్యార్థులు రూ.8,000లు, తృతీయ సంవత్సరం విద్యార్థులు రూ.10,000లు చెల్లించాల్సి ఉంటుంది. ఆయా విద్యార్థుల డేటాను సంబంధిత కళాశాలలు www.brauexams.com వెబ్‌సైట్‌కు అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఈ డేటాతో పాటు 'రిజిస్ట్రార్, డా.బిఆర్ఏయూ' పేరిట చేసిన ఆన్‌లైన్ పేమెంట్ కాఫీలను వర్శిటీ పరీక్షల విభాగం డీన్ కార్యాలయానికి ఆయా కళాశాలలు అందజేయాలి.

## 'స్వాతంత్ర్య' వేడుకులకు సన్నాహాలు

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకులకు డా. బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం సన్నాహాలు చేస్తుంది. దీనిలో భాగంగా ఏర్పాట్లుపై ఇటీవల సమీక్షను 'వర్శిటీ వైస్-ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్.రజని నిర్వహించారు. మరో వైపు విద్యార్థులకు, సిబ్బందికు, అధ్యాపకులకు పలు క్రీడా, సాంస్కృతిక తదితర పోటీలను నిర్వహించారు. వేడుకల కోసం కేంపస్




కూడా సుందరంగా తయారవుతోంది. ఈ వేడుకును యూనివర్సిటీలోని గౌతులచ్చన్న ఆరుబయిల రంగస్థల ప్రాంగణంలో జరగనున్నాయి.

# ఏపీ పీజీసెట్-2024 వెబ్‌కౌన్సిలింగ్

### డా.బిఆర్ఏయూలో ప్రవేశాలకు అవకాశం




**రాష్ట్రంలో పలు యూనివర్శిటీలు, అనుబంధ కళాశాలల్లోని ఆర్ట్స్, సైన్స్ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం జూన్ 10వ తేదీ నుంచి నాలుగు రోజులు పాటు నిర్వహించిన ఏపీ పీజీసెట్-2024 పరీక్షలకు వెబ్‌కౌన్సిలింగ్ షెడ్యూల్‌ను ఆంధ్రయూనివర్శిటీ విడుదల చేసింది. ఆగష్టు 7వ తేదీ నుంచి ఈ వెబ్‌కౌన్సిలింగ్ ద్వారా ఆయా కోర్సులను విద్యార్థులు ఎంపిక చేసుకోవచ్చు. డా. బిఆర్ఏయూకు సంబంధించి ఏపీ పీజీసెట్ ద్వార పలు కోర్సుల్లోకి ప్రవేశాలు పొందవచ్చు.**

ఆర్ట్స్ కళాశాలలోని 1. ఎం.కాం. 2. ఎం.ఎ.(ఎకనామిక్స్) 3. ఎం.ఎ.(రూరల్ డెవలప్‌మెంట్) 4. ఎం.ఇడి. 5. ఎంఎల్ఐసి 6. ఎం.ఎ.(సోషల్‌వర్క్) 7.ఎం.ఎ.(ఇంగ్లీష్) 8. ఎం.ఎ.(తెలుగు) 9. ఎం.జె.ఎం.సి.(జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్)లకు ఈ వెబ్‌కౌన్సిల్‌లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అభ్యర్థులు అప్షన్ ఇచ్చుకోవచ్చు. అదేవిధంగా వర్శిటీ సైన్స్ కళాశాలలోని 1. ఎం.ఎస్సీ.(బయోటెక్నాలజీ) 2. ఎం.ఎస్సీ. (మైక్రోబయాలజీ) 3. ఎం.ఎస్సీ. (ఆర్గానిక్ కెమిస్ట్రీ) 4. ఎం.ఎస్సీ. (అనలటికల్ కెమిస్ట్రీ) 5. ఎం.ఎస్సీ. (మేథ్‌మెటిక్స్) 6. ఎం.ఎస్సీ. (అప్లడ్ మేథ్‌మెటిక్స్) 7. ఎం.ఎస్సీ. (ఫిజిక్స్)లకు ఏపీపీజీసెట్ ద్వారా ప్రవేశాలు పొందవచ్చు. మరిన్ని cets.apsche.ap.gov.in వెబ్‌సైట్‌ను చూడ వచ్చు. పీజీ ప్రవేశాలు పొందదేవారికి డా. బిఆర్ఏయూ పలు వసతులను కూడా కల్పిస్తున్నది. పచ్చని పరిసరాలు, ఆధునిక వసతులతో కూడిన హాస్టళ్లు, కిచెన్‌లు, గ్రంథాలయాలు, వ్యాయమ శాలలు, ప్రయోగశాలలు, యోగా హాల్‌లు, హెల్త్ సెంటర్ డా. బిఆర్ఏయూ కలిగిఉంది. అదేవిధంగా కాఫీ కేఫ్, బ్యాంక్ మరియు బ్రౌజింగ్ కోసం వైఫై సదుపాయం కూడా విద్యార్థులకు కేంపస్‌లో అందుబాటులో ఉన్నాయి.

## అవీ... ఇవీ

- జులై 9వ తేదీన నిర్వహించిన డిగ్రీ చివరి ఏడాది ఇన్‌స్టెంట్ పరీక్షా ఫలితాలను డా. బిఆర్ఏయూ 18వ తేదీన విడుదల చేసింది. 241 మంది విద్యార్థులు ఈ పరీక్షకు రాయగా అందులో 95.85 శాతం(231 మంది) ఉత్తీర్ణత చెందారు. దీనికి సంబంధించిన మార్కులు జాబితాను వర్శిటీ సిద్ధం చేసింది.
- నాక్ గుర్తింపు కోసం వర్శిటీ మరోసారి సిద్ధమవుతోంది. అందులో భాగంగా జులై రెండోవారంలో పలు కమిటీలను 'వర్శిటీ ఐక్యూఎసి ఏర్పాటు చేసింది. విభాగాల వారిగా సంబంధిత రికార్డులను ఆయా కమిటీలు పరిశీలించాయి. మరింత మెరుగుగా ఫైల్స్ నిర్వహణకు పలు సూచనలు ఆయా కమిటీ సభ్యులు విభాగాలకు చేశారు.
- డా. బిఆర్ఏయూ పరిధిలోని బీపీఈడి, డీపీఈడి ప్రథమ, బీటెక్ ఎనిమిదో సెమిస్టర్ ఫలితాలు విడుదలయ్యాయి. బీటెక్‌లో సిఎస్ఈ, ఈసీఈ, మెకానికల్ బ్రాంచిల్లో 198 మంది ఈ పరీక్షలు రాయగా 196 మంది ఉత్తీర్ణత చెందారు. బీపీఈడీలో 270 మందికి 250, డీపీఈడీలో 47 మందికి 46 మంది పాస్ అయ్యారు.
- వర్శిటీ పరిధిలోని 14 బిఇడి కళాశాలల విద్యార్థులకు ప్రథమ సెమిస్టర్ పరీక్షలు జులై 19వ తేదీ నుంచి శ్రీకాకుళం, పలాస, టెక్కలి, రాజాం, పాలకొండ కేంద్రాలుగా జరిగాయి. ఫలితాలు త్వరలో వెలువడనున్నాయి.
- వర్శిటీ పరిధిలోని పీజీ ప్రథమ సెమిస్టర్, ఎంసిఎ నాలుగో సెమిస్టర్ ఫలితాలను డా. బిఆర్ఏయూ విడుదల చేసింది.
- డా.బిఆర్ఏయూ పరిధిలోని పీజీ రెండో సెమిస్టర్ పరీక్షలు ఆగష్టు 20వ తేదీ నుంచి మొదలుకాకున్నాయి. అదేవిధంగా బీటెక్ రెండో సెమిస్టర్ పరీక్షలు ఆగష్టు 22వ తేదీ నుంచి జరగనున్నాయి
- డా.బిఆర్ఏయూ నూతనంగా ప్రారంభించిన 'ఏ మల్టీ డిసప్లనరీ ఇంటర్నేషనల్ ఆఫ్ డా. బి.ఆర్. అంబేద్కర్ యూనివర్శిటీ - శ్రీకాకుళం'లో ప్రచురితం చేసేందుకుగాను పరిశోధన వ్యాసాలను అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థుల నుంచి వర్శిటీ ఆహ్వానిస్తోంది. drbraujournal@gmail.com వర్శిటీ మెయిల్‌కు ఈ వ్యాసాలు పంపించాల్సి ఉంటుంది.

Printed and Published by Prof. P.Sujatha, Registrar, Dr.BRAU-SKL.
Editorial Members: 1. Dr. R.Tirupathi Rao, Co-ordinator, Dept.of JMC. 2. Dr. G.L.V. Prasada Rao, Co-ordinator, Media Relations, Dr.BRAU-SKL.